

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



సోమవారం 6 అక్టోబర్ 2025 6 పేజీలు




# స్థానిక ఎన్నికలకు సమాయత్తమవుతున్న పార్టీలు



- హస్తానికి విజయం హస్తగతమయ్యేనా?
- గులాబి గుబాలించేనా?
- కమలం వికసించేనా?

2లో

సూర్య వేల్పూర్

అనుకున్నట్టుగానే ఎన్నికల కోలాహలం గ్రామాల్లో ప్రారంభమైంది. స్థానిక ఎన్నికలకు ఆయా పార్టీలు సమాయత్త మావుతూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో హస్తగతం చేసుకుంటామని రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీని విజయం వైపు దూసుకెళ్తాయని నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

2లో



### మద్యం మత్తులో జిల్లా కేంద్రంలో

## అర్ధరాత్రి కత్తిపోట్లు....



సూర్య ఇందూర్:

నిజామాబాద్ జిల్లాకేంద్రంలో సమీప బంధువులైన ఇద్దరు యువకుల మధ్య మద్యం తాగిన అనంతరం మద్యం మత్తులో (మిగతా 2లో)

### ముఖ్యమంత్రి పర్యటించి నెల రోజులైనా

## అందని సహాయం

- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి
- మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్



సూర్య,నాగిరెడ్డిపేట్

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు ,వరదలతో పంటలు నష్ట పోయిన రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటా మని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెల రోజులు గడిచినా పైసా సహాయం అందించలేదని, (మిగతా 2లో)



# స్థానిక ఎన్నికలకు సమాయత్తమవుతున్న పార్టీలు

**సూర్య వేల్పూర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తానన్నా హామీలు నెరవేర్చలేదని ఒక నానుడి ప్రజల్లో కొనసాగుతుంది అని ప్రజల్లో కొన్ని అభిప్రాయలు ఉన్నాయి. అయితే సాధారణంగా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే స్థానిక ఎన్నికల్లో కూడా విజయ దుందుభి మోగించే అవకాశం ఉంటుంది .కానీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి కొన్ని అనుకూలంగా లేదన్న విషయం వ్యక్తం అవుతుంది. బాల్కొండ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సీటును కైవసం తీసుకున్న దృష్ట్యా టిఆర్ఎస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అయితే బాల్కొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ నేత సునీల్ రెడ్డి ఎన్నో ప్రజా కార్యక్రమాలు చేస్తూ తనదైన శైలిలో కార్యకర్తలను తన యొక్క చరిష్మాతో అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేయిస్తూ కాంగ్రెస్ పార్టీని బాల్కొండలో ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు ప్రయత్నం చేస్తూ ముందుకు వెళున్నారు. ముఖ్యంగా గత పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డులను ఇవ్వకపోవడంతో స్థానికంగా ఉన్న పేద బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డులను పొంది కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మాట్లాడుతున్నారని జగమెరిగిన వాస్తవం. అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయించి వాటి నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేస్తూ బిల్లును మంజూరు చేయించడంలో కాంగ్రెస్ పార్టీ ఉత్సాహం చూపుతుంది. అయితే ప్రతి గ్రామంలో దాదాపుగా 20 నుంచి 30 కుటుంబాలు ఇంది రమ్మ గృహాలు నిర్మించుకొని తద్వారా వేరే దరఖా స్తుదారులకు కూడా మంజూరు చేసే అవకాశాన్ని కల్పించి కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో స్థానిక ఎన్నికలను కైవసం చేసుకొనే అవకాశం ఏర్పడుతుంది. కొన్ని అభివృద్ధి కార్యక్రమా ల్లోఅన్నిట్లోనూ కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతున్నదనే ది స్థానికల్లో అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్థానిక ఎన్నికలు ఎలాగైనా హస్త గతం చేసుకునేలా హస్తం పార్టీ తనదైన శైలిలో ముందుకు వెళుతుంది. దాదాపుగా గత ఆరు నెలల నుండి స్థానిక ఎన్నికల వైపు దృష్టి పెట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సరైన సూచనలను చేస్తూ గెలుపు పై పనిచేసిన వారికి అందలమెక్కించే అవకాశం ఉందని తెలుస్తుంది. ప్రస్తుతం కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పెన్షన్లు తదితర అంశాలు వ్యతిరేకత పెంచిన అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ కాబట్టి ప్రజలు హస్తం పార్టీని అందలమెక్కించే అవకాశం ఎంతైనా ఉంది. జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో ఈసారి బీసీ రిజర్వేషన్లు 42 శాతాన్ని ప్రకటించగా మిగిలిన స్థానాలను ఎస్సీలకు ఎక్కువ స్థాయిలో రిజర్వ్ చేయడంతో కాంగ్రెస్ పార్టీ తనదైన ముద్రను వేసుకుంది. కాంగ్రెస్ పార్టీ గత 70 సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాలకె అందలమెక్కించే విషయంలో ముందు ఉంటుందని నిరూపించుకుంది. అయితే రిజర్వేషన్లు ప్రకటించిన అనంతరం ఎవరు జెడ్పిటిసి ఎంపీపీ సీట్లను కైవసం చేసుకోవడానికి ఆర్థికంగా వీటి సామాజికంగా పేరు ఉన్న వ్యక్తులు పావులు కదుపుతున్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను అదేవిధంగా పార్టీ క్యాడర్ ను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాయి. అయితే ఇదే కోవలో బిజెపి పార్టీ కచ్చితంగా స్థానిక ఎన్నికల్లో వికసిస్తుందనేది వారి అభిప్రాయం. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో కార్యక్రమాలను చేసి క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను చెప్పుకుంటూ ముందుకు వెళ్లి స్థానిక సీట్లను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రజలకు ఉచిత రేషన్, సిలిండర్లు, యూరియా వంటి కొన్ని పథకాలలో సబ్సిడీలను అందించడంలో బిజెపి ముందుకు సాగుతుందని స్థానిక నాయకులు అంటున్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని కాదనుకున్న ప్రజలు ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ పార్టీ నీ అందలం ఎక్కించిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలలో ఏ ఒక్కటి పూర్తి కాకుండా వెనుకబడిందని ప్రజల్లో వ్యతిరేక భావాన్ని పెంచుతుందని ఇప్పుడున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని నాయకులు అంటున్నారు. అయితే ప్రజల అభిప్రాయాన్ని మూడు పార్టీలు మూడు విధాలుగా అంచనా వేసినప్పటికీ ప్రజల్లో ఉన్న ఆలోచనను ఎవరు కూడా బహిరంగ పరచలేరు. ఎందుకంటే నాయకులకు అంటే ఎక్కువ ప్రజలకు పార్టీలను అంచనా వేసే తెలివితేటలను కలిగి ఉన్నారు. రాష్ట్రంలోని ఇప్పుడున్న స్థానిక ఎన్నికల్లో ఏ పార్టీకి మొగ్గ చూపుతారనేది వేచి చూడాల్సిన అంశం ఎదురైంది.

# ముఖ్యమంత్రి పర్యటించి నెల రోజులైనా అందని సహాయం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు ఎక్కువ చేతలకు తక్కువ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఆదివారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండల కేంద్రం సమీపంలోని మంజీరా నది పరివాహక ప్రాంతం, నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో ముంపుకు గురై నష్టపోయిన పంటలను మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో దాదాపు 40 వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో 344 కోట్ల రూపాయల నష్టం జరిగిందని జిల్లా అధికారులు సర్వేలు జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, ఇప్పటివరకు ఈ జిల్లాకు 34 రూపాయలు కూడా విడుదల చేయలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. భారీ వర్షాలతో జిల్లాలో ఎక్కడికక్కడ రోడ్లు తెగిపోయాయని, విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, చెరువులు తెగిపోయి కాల్వలకు గండ్లు పడ్డాయని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ ఒక్కచోట కూడా పునరుద్ధరణ



ప్రక్రియను ప్రారంభించలేదన్నారు. ముఖ్యమంత్రి కామారెడ్డి జిల్లాకు వచ్చి కామారెడ్డి -ఎల్లారెడ్డి నియోజకవర్గల మధ్యలో తెగిపోయిన బ్రిడ్జిని చూసి పోయారని, బ్రిడ్జి తెగిపోయి నెల రోజులైనా మరమ్మతులు చేయకపోవడంతో ఎల్లారెడ్డి నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సులు నడవడం లేదన్నారు. దీంతో జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల చదువులకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించిన సమయంలో రోడ్లు, చెరువులు, విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తిచేయాలని 15 రోజుల్లో మళ్లీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తానని చెప్పి నెల రోజులు గడుస్తున్నా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించింది లేదన్నారు. ఇన్చార్జి మంత్రి సీతక్క ఇటు జిల్లా వైపు మళ్లీ చూసింది లేదనీ, బ్రిడ్జిలు రిపేరు చేసింది లేదు, రైతులకు పైసా సాయం చేసింది లేదన్నారు. రైతులకు సమయానికి యూరియా సరఫరా చేయక, రెండు పంటలకు రైతుబంధుకు ఎగనామం పెట్టి, సన్న వడ్లకు బోనస్ ఇవ్వకుండా, వరదలతో నష్టపోయిన రైతులకు పైసా నష్టపరిహారం చెల్లించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఉసురు పోసుకుంటున్నాడని ఆయన విమర్శించారు. పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువకు భారీ వర్షాల కారణంగా నాలుగైదు చోట్ల భారీ గండ్లు పడ్డాయని, రైతుల పంటలకు సాగునీరు అందించడానికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వరద బాధితులకు వరద ముంపు తో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరానికి 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్, జనార్దన్ గౌడ్, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దిన్, టీఎస్పీఎస్సీ మాజీ బోర్డు మెంబర్ సుమిత్రా ఆనంద్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, నాగిరెడ్డిపేట మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య. మండల నాయకులు దుర్గా రెడ్డి, మోతె శ్రీనివాస్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మురళి, కృష్ణ, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్,వంశీకృష్ణ గౌడ్, యాదగిరి, లక్ష్మీకాంతం, ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ 5 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టు 5 వరద గేట్ల ద్వారా19,083 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు లోకి ఎగువ పరివాహక ప్రాంతంలో నుండి 19,083 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ అక్షయ్ తెలిపారు. ఆదివారం సాయంత్రానికి నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1404.90 అడుగుల నీరు నిల్వ ఉందని, టీఎంసీలలో 17.80 గాను 17. 65 టీఎంసీల నీరు నిలువ ఉందన్నారు. ఇన్ ఫ్లో పెరిగితే ఏ క్షణంలోనైనా మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత ప్రజలు మంజీరాలోకి వెళ్ళవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ప్రాజెక్టు పై పర్యాటకుల సందడి నెలకొంది.



# భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అధిక వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణంలో ఉదయం నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలో గతంలో ముంపునకు గురైన GR కాలనీలలో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్, రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి పర్యటించి ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం వలన జి ఆర్ కాలనీ బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న నీటి ఉద్రితిని ప్రత్యక్షంగా పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గతంలో భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను, నష్టాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు అప్రమత్తంగా ఉండి కాలనీవాసులను అప్రమత్తం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలను చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించినారు. జి ఆర్ కాలనీతో పాటు కామారెడ్డి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నింటిలో అధికారులు పర్యటిస్తూ అధిక వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మద్యం మత్తులో జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్లు...

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన ఘర్షణలో ఒకరిపై ఒకరు పరస్పరం దాడులకు పాల్పడగా ఓ యువకుడికి కత్తిపోట్లు కాగా మరో యువకుడు గాయపడ్డాడు. నిజామాబాద్ రూరల్ ఎస్సై మహమ్మద్ ఆరిఫ్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నగరం లోని చంద్రశేఖర్ కాలనీకి చెందిన ఆకాశ్, మాణిక్ అనే ఇద్దరు యువ కులు కలిసి శనివారం రాత్రి ఓ చోట మద్యం సేవించారు. అనంతరం వీరి మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణ చోటు చేసుకున్నది.ఈ ఘర్షణలో ఆకాశ్ కు స్వల్పగాయాలయ్యాయి. ఇంటికి తిరిగి వచ్చిన ఆకాశ్ ముఖంపై గాయాలు చూసి అతడి తమ్ముడు,కుటుంబ సభ్యులు ఏం జరిగిందని ప్రశ్నించి, వారందరూ కలిసి దాడి చేసిన మాణిక్ ఇంటికి వెళ్లి అతడిని నిలదీశారు.ఆగ్రహంతో మళ్లీ ఇంట్లోంచి కత్తి తెచ్చి ఆకాశ్ తలపై దాడి చేశాడు.ఈ దాడిలో ఆకాశ్ తలపై గాయమైంది. దీంతో అక్కడే ఉన్న ఆకాశ్ తమ్ముడు అరుణ్ కూడా మాణిక్ పై దాడి చేశాడు. దీంతో మాణిక్ కు సైతం గాయమైంది.ఇరువురిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇరుపక్షాల వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఘనంగా గ్యార్వి షరీఫ్ వేడుకలు

## - ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని గ్యార్వి షరీఫ్ వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ పాల్గొని ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.శనివారం రాత్రి లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన హై కోర్ట్ లాయర్ మహమ్మద్ మోహిన్ అహ్మద్ ఖాద్రి క్వాడ్రిస్ ఫామ్ హౌస్‌లో మహమ్మద్ మోహిన్ ఖాద్రి గ్యార్వి షరీఫ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మహమ్మద్ ఖాద్రి,ముస్లిం మత పెద్దలు,మాగ్రీబ్ ప్రార్థనలు చేశారు.సామూహిక ప్రార్థనలు బరాక ఆశీర్వాదాలు నిర్వహించారు.ముస్లిం పెద్దలు, మహమ్మద్ ఖాద్రితో కలిసి ఎమ్మెల్యే భోజనాలు చేశారు. అనంతరం నియోజకవర్గంలో వివిధ మండలాల ప్రజలకు పవిత్రమైన భోజనం ఏర్పాటు చేశారు.గ్యార్వి షరీఫ్ వేడుకల్లో ఖవాలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గ్యార్వి షరీఫ్ వేడుకల్లో వివిధ మండలాల ముస్లిం మత పెద్దలు,మైనార్టీ యువకులు,లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధారి మండల మాజీ ఎంపీపీ ఆకుల శ్రీనివాస్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా,నాయకులు సంగన్న గారి రవి గౌడ్,మోహిద్,వంజరి ఎల్లమయ్య,ప్రసాద్ గౌడ్,ఇబ్రహీం,దూరిశెట్టి అశోక్, వాహబ్,షాదుల్లా హర్షద్,పార్టీల కతీతంగా నాయకులు,నియోజకవర్గ ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి టికెట్టు ఎవరికి దక్కేనో

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రానికి జడ్పిటిసి టికెట్ ఎవరిని వరిస్తుందో అనేది ఉత్కంఠ కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీలోని జెడ్పిటిసి టికెట్ కోసం కొంతమంది నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ కేటాయించడంతో బీసీల్లో ఏ వ్యక్తి ప్రజ సేవలో ఉన్నారు వారికి జెడ్పిటిసి టికెట్ అందించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది .ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోని వేల్పూర్ మండల లంలో సునీల్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిసి నాయకుడు ముదిరాజ్ కులస్తుడు టికెట్టు దక్కించుకునే ప్రయత్నాన్ని చేస్తున్నట్లుగా సమాచారం. సునీల్ రెడ్డికి మొదటి నుండి ఈ వ్యక్తి అత్యంత సన్నిహితుడుగాను పార్టీలోని ఎన్ని ఆటంకాలు వచ్చినా సునీల్ రెడ్డి పక్కన నుండి రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషించిన వ్యక్తిగా పేరుంది. అయితే ఈ వ్యక్తి పార్టీలోని ముఖ్య నాయకుడిగా అలాగే చిన్న వయసులోనే రాజకీయ అరంగేట్రం చేసి శభాష్ అనిపించుకున్నారు. అయితే బీసీల్లో వెతికినట్లయితే ప్రజానాయకుడిగా ఇటు కాంగ్రెస్ కార్యకర్తల్లోనూ మంచివాడిగా పేరు తెచ్చుకొని రాజకీయ పలుకుబడి సంపాదించిన నాయకుడు అని చెప్పవచ్చు. అయితే ఈ పీఠం కొరకు సీనియర్ నాయకులు ఎవరైనా పోటీ పడుతున్నారనే విషయం ఇప్పటికీ తెరపైకి రాలేదు. కానీ టిఆర్ఎస్ పార్టీ నుంచి అదేవిధంగా బీజేపీ పార్టీ నుంచి జెడ్పిటిసి టికెట్ ఆశించే వ్యక్తులు రాజకీయంగా ఎవరనేది ఇంకా పేర్లు వెల్లడి కాలేదు. అక్టోబర్ నామినేషన్ల పర్వం కొనసాగించి ఎన్నికలను పూర్తి చేసే విధంగా అధికారులు సన్నాహాలు చేస్తూ ఉన్నారు. అయితే గ్రామాల్లోని రాజకీయాలు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయి. టికెట్ను ఆశించే వ్యక్తులు ఆయా నాయకులను కార్యకర్తలను ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి విందు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి .ఏది ఏమైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడానికి అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయనేది వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ పార్టీలో వేల్పూర్ మండలంలోని ఉన్న ప్రతి నాయకుడికి ఒక్కొక్కరికి నియోజకవర్గస్థాయి రాష్ట్ర స్థాయిలో పదవులు ఇప్పుడు అందరికీ ఉన్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్లు ఆశిస్తున్న ముదిరాజ్ కులస్తుడికి మార్గం సుముఖమైందని అందరూ అనుకుంటున్నారు. అదే విధంగా సునీల్ రెడ్డికి అన్నిట్లోనూ చేదోడు వాదోడుగా ఉండి తనదైన శైలిలో రాజకీయాన్ని నడిపించిన వ్యక్తిగా ప్రజలో నిలిచారు. ఒకవేళ ప్రత్యర్థి అభ్యర్థులు టికెట్ ఆశించినప్పటికిని ఆర్థికంగా గెలుపు సాధించే మార్గం ఉన్నప్పటికిని కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఈ ముదిరాజ్ నాయకుడికి ప్రజల్లో మంచి నాయకుడని సేవ చేసే దమ్మున్న నాయకుడని చెబుతున్నారు. అయితే నామినేషన్ల పర్వం 10 రోజుల నుండి ఉత్కంఠకు తెరపడే అవకాశం ఉందని స్థానిక నాయకులు అంటున్నారు. ఆయా పార్టీల వ్యక్తులు తమ నాయకుడిని ఎన్నిక చేయడానికి ఆస్కారం ఉన్నప్పటికిని ఏ పార్టీ ముందుగా ప్రకటిస్తుందో అని వేచి చూస్తూ అందరూ స్తబ్దతగానే ఉన్నారు. అయినప్పటికిని కాంగ్రెస్ పార్టీలో ఈ ముదిరాజ్ నాయకుడికి మార్గం సుముగం అయినట్టుగా తెలుస్తోంది.

## టికెట్ నాకే కావాలి

**- అధికార పార్టీలో భారీగా దరఖాస్తులు**

**సూర్య- నవీపేట్**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టడంతో టికెట్ నాకే కావాలి అంటూ నాయకుల హడావిడి మొదలైంది. జెడ్పిటిసి, 3 ఎంపీటీసీ స్థానాలకు అర్హులైన అభ్యర్థుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసేందుకు మండల కేంద్రానికి చెందిన అధికార పార్టీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బరిలో నిలిచేందుకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పలువురు మండల స్థాయి నేతలు టికెట్ కోసం తమ పేరును ప్రతిపాదించాలని దరఖాస్తు చేసుకున్నారు. టికెట్ నాకే కావాలి అని నాయకులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. నాకు ఇవ్వడం వీలు కాకపోతే కుటుంబ సభ్యులకైన ఇవ్వాలని అడుగుతున్నారు. ఒక జెడ్పిటిసి 3 ఎంపీటీసీ స్థానాలకు గాను జెడ్పిటిసి టికెట్ నాకే కావాలంటూ మోస్రా సాయరెడ్డి దరఖాస్తు చేసుకోగా. 3, ఎంపీటీసీలకు 19 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి ఎంపీటీసీ స్థానానికి కస్తూరి సుజాత, రాజేందర్ కుమార్ గౌడ్, నేతికుంట భగవాన్, గుర్రపు రవి, నవీన్ రాజ్, డాంగే సతీష్. రెండవ ఎంపిటిసి కి గోత్రాల సావిత్రి, నేతికుంట సవిత, సమ్మె, సువర్ణ, కేఎల్వి రేఖ, నేతికుంట సుజాత. మూడవ ఎంపీటీసీ కి ముద్దంగుల గంగామణి, డాంగే చిన్ను బాయి, ముద్దంగుల శ్యామల, భీమర్తి స్వాతి, సమ్మె, చల్ల లావణ్య, కెఎల్వి రేఖ. పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతూ దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్నవారి బలాలు, బలహీనతలు, సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేయనున్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు నేతికుంట భగవాన్, రాజేందర్ కుమార్ గౌడ్, మోస్రా సాయరెడ్డి, సంజీవ్ రెడ్డి, భీమర్తి మోహన్, నవీన్ రాజ్, నేతికుంట గోపాల్, రవీందర్, జబీర్, కృష్ణ, మొహీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం ప్రారంభం

**సూర్య ఇందూర్**



సిరికొండ మండలం కొండూరు గ్రామంలో ఐ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. సూపర్వైజర్ అనీష్ సెంటర్ ఇన్చార్జి లు సంతోష్, కుందల శ్రీనివాస్ ఏరా ప్రవీణ్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నాయకులు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మృతిపట్ల సానుభూతి తెలియజేస్తూ, బోధన్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షు లు మానల మోహన్ రెడ్డి,ఎన్డీసీసీ బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి ఆదివారం నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అడవిలింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలీస్ నాగరాజు కుమార్తె నిశ్చితార్థ వేడుకలు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించిన ఈ నిశ్చితార్థ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, హాజరై, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అడవిలింగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటిసి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### జోరువానలోనూ ఆర్ఎస్ఎస్ శతాబ్ది పథసంచలన్ ఉత్సాహం

**సూర్య పిట్లం**



మండల కేంద్రంలో విజయదశమి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు భిన్నమైన ఉత్సాహం ప్రదర్శించారు. జోరువాన కురుస్తున్నా ఉత్సాహం తగ్గకుండా, పిట్లం, నిజాంసాగర్, మహమ్మద్నగర్ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 500 మంది స్వయంసేవకులు పాల్గొన్నా రు. సుమారు మూడు కిలోమీటర్ల మేర ప్రధాన వీధుల గుండా పథసంచలన్ ప్రదర్శనగా సాగి, ప్రజల దృష్టిని ఆకర్షించింది.

## రామాలయ నిర్మాణానికి భక్తుల విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి కడారి రామస్వామి 11 వేల రూపాయ లు,చింతల సత్యనారాయణ, శంకర్ 12 వేల రూపాయలు,యాస రమేష్ రెడ్డి 11 వేల రూపాయల విరాళాన్ని ఆదివారం ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామాలయ స్ఫూర్తితో గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు సందుగారి రవీందర్ రెడ్డి,సింగిరెడ్డి విలాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## .గ్రూప్ -1 సాధించిన వినోద్‌కు సన్మానం

**సూర్య- నవీపేట్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ -1 పరీక్ష ఫలితాలలో కోస్లి గ్రామానికి చెందిన వినోద్ జిల్లా పంచాయతీ అధికారిగా ఉద్యోగం సాధించి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు ఆదివారం ఆయన ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ ఇందూర్ హరీష్ మాట్లాడుతూ.. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి జిల్లా పంచాయతీ అధికారిగా ఉద్యోగం సాధించడం అభినందనీయమని అన్నారు. యువతి, యువకులు వినోద్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ సాయన్న, మోహన్, రాము, అశోక్, బాలరాజు, రాజశేఖర్, శీను, సాయి పాల్గొన్నారు.

## చిన్నారులకు బహుమతుల ప్రదానం

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దుర్గా మాత శోభాయాత్రలో నృత్యాలు చేసిన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది.చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకోవడంతో బహుమతులు అందజేయడం జరిగిందని వీడిసి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంజీవ్,దేవేందర్, రమేష్,ప్రసాద్,లింగం,తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య పిట్లం**



మండల కేంద్రం అయిన పిట్లం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో పాఠశాలలో 1993 - 1996 సంవతసరం బ్యాచ్ 8వ, 9వ, 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. 30 సంవత్సరాల తరువాత కలుసుకున్న స్నేహితులందరు వారి అనుభవాలను అందరితో పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు మ్యాడం విశ్వనాథం, చంద్ర శేఖర్, నారాయణ, వేణుగోపాల్ రావ్, కాంతబాయి మేడం, సుభాష్ సార్, దయానంద్, జునియర్ అసిస్టెంట్ శివరాం, 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సూర్య-భిక్కనూర్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు బిజెపి చేపట్టిన అభివృద్ధి పనులను



ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో వార్డు మెంబర్ స్థాయి నుండి జడ్పిటిసి స్థానం వరకు పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి నియోజకవర్గంలో మరోసారి బిజెపి జెండా ఎగర వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ వల్లికి సన్మానం



కోమన్పల్లి గ్రామానికి చెందిన శ్రీవల్లి మొన్న జరిగిన బతుకమ్మ వేడుకల్లో కూచిపూడి నృత్యం లో మలేషియాలో అద్భుత ప్రతిభ కనబరిచిన సందర్భంగా బాలికను హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. బాలిక అత్యుత్తమ ప్రతిభ కనపరచడానికి ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను కూడా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## భయం గుప్పిట్లో కామారెడ్డి..!

**- వానమ్మ వానమ్మ ఒక్కసారి అన్న వచ్చి పోవా వానమ్మా గతంలో....**
**- నేడు.. వానమ్మ వానమ్మా ఒక్క సంవత్సరం ఆగి రావమ్మ....**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి ప్రజలను మళ్లీ భయాం దోళన గురి చేసినటువంటి వర్షం ఆదివారం రోజున ఉదయం మేఘాలు కమ్ముకొని భారీగా చీకటి వాతావరణం ఏర్పడి ప్రారంభమైన వర్షం ఒక్కసారిగా భారీగా కురవడంతో పట్టణ ప్రజలు ప్రత్యేకంగా జి ఆర్ కాలనీ వాసులు మళ్లీ ఏం ఉపద్రవం జరుగునో అని బయోందోళనల మధ్య బిక్కుబిక్కు మంటూ సుమారు రెండున్నర గంటలు ఎదురుచూడడంతో కుటుంబాల మధ్య కాలనీవాసుల మధ్య, అదేవిధంగా అధికారుల మధ్య మరోమారు మూలుగుతున్న నక్కపై తాటి పండు పడ్డట్టు అయ్యింది, లోతట్టు ప్రాంత వాసులలో అధికారుల కోసం, వర్షం దేవుని వేడుకుంటూ బిక్కుబిక్కుమ ంటూ ఆదివారం రోజున గడపాల్సి వచ్చింది, ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ హుటాహుటిన హైదరాబాద్ రోడ్ పరిసర ప్రాంతాలను జి ఆర్ కాలనీ మరియు లోతట్టు ప్రాంతాలను అధికారులతో సహా పరిశీలించి అందరికీ ధైర్యం చెప్పారు ,ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బాగిర్తిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ గంగయ్యగారి నరసింహులు ను ఆదివారం టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల నర్సింలు తండ్రి అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఇంద్రకరణ్ రెడ్డి నర్సింలు కుటుంబ సభ్యులను పరామర్శించి అతని తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గుండె నిబ్బరంతో ఉండాలని ఆయనను కోదాడుచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు

## కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే

**సూర్య- నవీపేట్**



స్థానిక ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సోమవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో గల రఘుపతి రెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నారని పట్టణ అధ్యక్షులు నేతికుంట భగవాన్ తెలిపారు. ఈ సమావేశానికి నాయకులు, ముఖ్య కార్యకర్తలందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని కోరినారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ సమావేశం

**సూర్య నస్రుల్లాబాద్**



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నరసింహులు గౌడ్ అధ్యక్షతన పార్టీ సమావేశం ఘనంగా నిర్వహించారు.కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్,రైతుబం ధు జిల్లా మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి,ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు,మాజీ జడ్పీటీసీ రత్న కుమార్ హాజరయ్యారు. సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు విజయం సాధించా లనే దిశగా వ్యూహరచనచేప ట్టారు.పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్ళి,గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 13 గ్యారెంటీలు,420 హామీలు అమ లు చేయకపోవడం ద్వారా రాష్ట్ర ప్రజలను మోసంచేసిందని నేతలు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వవైఫల్యాలనుగ్రామస్థాయిలో ప్రజలకు తెలియ జేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మైలారం గ్రామానికి చెందిన 20మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు టేకుర్ల సాయిలు,వెంకట్ సార్,గంపల శంకర్,అల్లం రాములు,లక్ష్మణ్,గంగాధర్, సాయిలు ,శ్రీనివాస్ గౌడ్,రాజు, రేహాన్,రాము ,శ్రీను, భూమయ్య, సాయిలు, లక్ష్మణ్, దత్తు, బద్రి, దేవి, మోచి, గణేష్, ఎజాజ్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రెంజల్**



వరి కోతలు ప్రారంభం కావడంతో రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయ డం జరిగిందని రైతులు సద్విని యోగం చేసుకోవాలని సొసైటీ ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. దళారులకు విక్రయించుకోని మోసాల బారిన పడి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఇంద్రసేన్, సిబ్బంది కిషోర్, శ్రీనివాస్, రైతులు తదితరులు ఉన్నారు.

## ఆర్ ఆర్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**ముప్కాల్**



మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఆర్ ఆర్ ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.శాఖ ఆధ్వర్యంలో ద్వజ ప్రమాణం ,నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా బింపేల్లి భూమేశ్వర్, ముఖ్య వక్తగా విభాగ్ సంపార్క్ కొట్టురి శ్రీధర్ రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల ఆర్ ఆర్ ఎస్ ఘన చరిత్ర ను వివరించారు.ఈ కార్యక్రమంలో తాడూరి గంగాధర్, భరత్ స్వరూప్, జీవన్,దినేష్, ముస్కు భూమెష్,నాయకుడు సంతోష్,లింగం, చిల్క గోపాల్, గడ్డం సంతోష్, దాసరి నరేష్,జీవన్ ,ప్రభుత్వ ఉద్యోగులు,గ్రామ యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్న మండల అధ్యక్షుడు

**సూర్య రాజంపేట**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సావుసాని సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని ఎన్నికల ఇన్చార్జిగా వచ్చిన నరేందర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి జడ్పీటీసీతో ఎంపీటీసీ, సర్పంచ్ వార్డు మెంబర్ పదవులను కైవసం చేసుకోవాలని సూచించారు. అలాగే టికెట్ ఎవరికి వచ్చిన అందరూ సమిష్టిగా కృషిచేసి పార్టీకి కట్టుబడి భారతీయ జనతా పార్టీ నుండి నిలబడ్డ వ్యక్తికి సపోర్ట్ చేసి గెలిపించాలని కోరారు అలాగే ఎవ్వరు కూడా వార్డ్ నెంబర్ నుంచి జెడ్పిటిసి దాకా నిర్లక్ష్యం చేయొద్దని ప్రజలతో మమేకంగా ఉండి పార్టీ నిలబెట్టిన వ్యక్తిని గెలిపించాలని కోరారు పార్టీలో ఎప్పుడు కష్టపడి పనిచేసే కార్యకర్తలకి టికెట్లు వస్తాయని సూచించారు ఎన్నికల ఇంచార్జి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు టికెట్లు వస్తాయని సూచించారు అలాగే కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రజలందరూ బిజెపి వైపే చూస్తున్నారని తప్పకుండా బిజెపి విజయాలు సాధిస్తాదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన కొట్టంల భాగ్య లక్ష్మి 20 అనే వివాహిత ఉరి వేసుకుని మృతి చెందిందని ఎస్ఐ దీపక్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి కొంత కాలంగా ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేక బాధపడుతు ఉండేదని ఆదివారం ఉదయం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయిందిన్నారు.మృతిరాలి తండ్రి శ్రీనివాస్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.మృతురాలికి 2 సంవత్సరాలలోపు కూతురు భవ్యశ్రీ కలదన్నారు.

## హిందువుల సంఘటితమే ఆర్ఎస్ఎస్ యొక్క లక్ష్యం

**సూర్య రెంజల్**



భారతదేశంలో హిందువులను సంఘటితమై చేయడమే ఆర్ఎస్ఎస్ యొక్క లక్ష్యమని సహా ప్రాంత ప్రచార వక్త కల్వకురి ప్రభాకర్ జీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ రెంజల్ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవ ఆహ్వానం కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సంఘ కార్యకర్తలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సంచలన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పరమ పూజనీయులు డాక్టర్ కేశవరామ్ బలి రామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘను 1925లో విజయదశమి సందర్భంగా ప్రారంభించారన్నారు. విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి కావడంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశంలో హిందువులందరూ సంఘటితమై లక్ష్యంగా ఉందన్నారు. విదేశీ సంస్కృతులకు, విదేశీ వస్తువులకు, విదేశీ భాషా పరిమాణాన్ని దేశంలో బహిష్కరించినప్పుడే, భారతదేశంలో ఉన్నటువంటి సాంస్కృతి, సాంప్రదాయాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల ఆర్ఎస్ఎస్ కార్యవర్గ నిర్వాకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఎన్నికల లబ్ధి కోసమే బిఆర్ఎస్ పంట నష్టం డ్రామాలు

**- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రకృతి విపత్తు పై రాజకీయం చేయడం సిగ్గుచేటు ప్రజలు ప్రకృతి వైపరీత్యంతో కాకావికాలం చెందుతే వారిని పరామర్శించడానికి మీకు నెలరోజుల తర్వాత తీరిందా, లేదా స్థానిక ఎన్నికల లబ్ధి కోసమా? బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో వర్షాలు వడగళ్ల వాన వల్ల ఎన్నోసార్లు పంట నష్టం జరిగినా ఏ ఒక్కసారి కూడా రైతులను ఆదుకోలేదు ఇక్కడి ప్రజలపై ప్రేమతో రాలేదు స్థానిక ఎన్నికల్లో పరువు కాపాడుకోవడానికి హరీష్ రావు పర్యటన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హరీష్ రావు పర్యటన పై మాట్లాడుతూ కుటుంబ సమస్యలు నుండి తేరుకొని బాధితుల ను పరామర్శించడానికి నెల రోజులు పట్టిందిప్రజల నివాసాలు నీళ్లతో కొట్టుకు పోయి హహకారాలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎటుపోయారు వర్షాల్లో ప్రమాదమని తెలిసి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలిపాడ్ లో ముంపు ప్రాంతాలు చూడడానికి వచ్చారు వాతావరణం అనుకూలించక ప్రజలను పరామర్శించలేకపోయారు తిరిగి రెండు రోజుల్లో వచ్చి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించి వారి కుటుంబాలకు తక్షణ సహాయం కింద 11 వేల రూపాయల చొప్పున చనిపోయిన వారి కుటుంబాలకు నాలుగు లక్షలు అందించారు. అని అన్నారు. నాలుగు గంటలలో రోడ్లను మరమ్మతు చేసి రాకపోకలను పునరుద్ధరించారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి అధికారులను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.వారు ఇచ్చిన నివేదికను కేంద్రానికి పంపించారు మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి చేయాల్సిం దంతా చేస్తున్నారు కేంద్రం నుండి ఇప్పటివరకు ఒక పైసా సహాయం అందలేదు అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయే రోజులు వచ్చాయి వారి హయాంలో దోపిడి తప్ప రైతులకు, ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు రుణమాఫీ చేయలేదు, రేషన్ కార్డులు ఇవ్వలేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 65 వేల ఉద్యోగాలు ఇచ్చాం పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తున్నాం హౌసింగ్ కార్పొరేషన్ ఎత్తివేసి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని పదేళ్లలో నియోజకవర్గానికి 100 బెడ్ రూమ్ లు ఇవ్వలేదు అదే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను అందిస్తుంది తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రైతు భరోసా అందించాం ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయలు రైతు రుణ మాఫీ చేసాంపేదలకు సన్న బియ్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి ప్రజాపాలన అందిస్తున్నాం మీ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో మహిళ సంఘాలను పటిష్టం చేస్తున్నాం మీది మాటల ప్రభుత్వం మాది చేతల ప్రభుత్వం బయట కేంద్రం పై మాట్లాడతారు లోపటి నుండి బిజెపికి సహాయం అందిస్తుంటారు నిన్నటి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కూడా కేంద్రానికి సహాయపడ్డారు, వారి ప్రతి బిల్లుకు పరోక్షంగా ప్రత్యక్షంగా మద్దతు తెలి పారు. ప్రజలందరికీ ఈ విషయం తెలిసే మిమ్మల్ని ఓడించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు అవుతుందని ఆయన ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని ప్రభుత్వ సలహాదారులు సభ్యులని అన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నం దున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఈమధ్య జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయి లో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069కు సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**సూర్య.బీర్కూర్.**




మండల కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర్ రావు హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ 1925లో డాక్టర్ బలి రామ్ కేశవ ఎగ్డేవార్ ఆర్ఎస్ఎస్ లో స్థాపించారని 2025 వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పంచ పరివర్తనాన్ని అంశంపై తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు బస్వరాజ్, బీరుగొండ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశం

**- జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం**

**- మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీ నారాయణ**

**సూర్య నసురుల్లాబాద్**



జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు ఖరారైన నేపథ్యంలో ఆదివారం నసురుల్లా బాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీ నారాయణ హాజ రై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిం చారు. ఆయనమాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంఅన్నిరంగాల్లో అభివృద్ధి సాధించద న్నారు. పేద ప్రజల కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉచితగ్యాస్ స్లిండర్,జనధన్ ఖాతాలు,ఉచిత బియ్యం వంటి పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమం కేంద్ర నిధులతోనే జరుగు తోందని పేర్కొన్నారు. అక్టోబర్లో జరగ నున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని, నసురు ల్లాబాద్ మండలంలోని ప్రతి స్థాయిలో బీజేపీ జెండాఎగరవేయడం ఖాయ మన్నారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు ,మండల ఇన్‌చార్జ్ మోహన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు సున్నం సాయిలు ,వడ్ల సతీష్, మండల ప్రధాన కార్యద ర్శులు లక్ష్మణు, శేఖర్,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పండుగ పూట ఆర్టీసీ బాదుడు..!

**- నర్సాపూర్ డిపో పల్లె వెలుగు బస్సు కు పండుగ స్పెషల్ అని ఎక్స్ ప్రెస్**

**- బోర్డ్ పెట్టి డబుల్ పైసలు వసూల్ ..!**

**- లబోదిబో మంటున్న ప్రజలు......!**

**సూర్య ఎల్లారెడ్డి**


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
Narsapur (Medak) Depot
20174A18503 05/10/25 14:37
Service Number: BB04
EXPRESS 1.5
NSP-YELLAREDDY-TO-JBS Trip No:
YELLAREDDY TO
GANDIMAISAMMA
ADT: 1 x 250.00=₹ 250.00
Total ₹ 250.00
Payment Mode: Cash
CND: 237019 DRV: 801896
Waybill: 20105955Bus: TG35Z0024
ETIM No: I025000014 v1.9.29
NOT TRANSFERABLE
HAPPY JOURNEY
HELP LINE NO
040 69440000

ఎల్లారెడ్డి నుంచి గండి మైసమ్మ కు 250 రూపాయలు టికెట్ డబ్బులు వసూలు చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది, సామాన్యునికి పండుగ పూట సొంత ఊరికి వచ్చి వెళ్లేవారికి ఇదొక గుదిబండ లాగా మారింది ఆర్డినరీ బస్సు కు ఎక్స్ప్రెస్ బోర్డ్ తగిలించి, డబల్ రేటు పెట్టి సామాన్య ప్రజల దగ్గర వసూలు చేస్తూ, పండగపూట సంతోషంతో ఉండవలసిన సామాన్య ప్రజలను సంతోషం లేకుండాఈ తెలంగాణ ప్రభుత్వం,ఆర్టీసీ యాజమాన్యం చేస్తుందని ప్రజలు వాపోతున్నారు.

## చినుకు పడితే చిత్తడే

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ నుండి శ్రీ సరస్వతి మహా క్షేత్రం కు వెళ్లే ప్రధాన రహదారి మరియు 1వ వార్డు అడ్లూరు ఎల్జీపూర్ శివారులో గల బైపాస్ అండర్ పాస్ కింది నుండి ప్రధాన దారి బైపాస్ క్రింది నుండి సరస్వతి దేవాలయం కు వెళ్లే టువంటి మార్గం భక్తులకు అడ్లూరు- ఎల్జిపూర్ శివారు మరియు అడ్లూరుఎల్లారెడ్డి ప్రజలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నటువంటి ప్రదేశం ,కామారెడ్డిలో బైపాస్ అండర్ పాస్ అశోక్ నగర్ ఆనుకొని ఉంది , దీనిని ఎవరు పట్టించుకోవడంలేదని కనీసం మరమత్తు చేయడం లేదని, ఇప్పుడైనా నీళ్లు నిలువకుండా చేయాలని ప్రజలు వాపోయారు, అందులోకి వెళ్ళాలన్నా వర్షం పడితే రావాలన్నా భయంగా ఉందని భక్తులు మరియు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు నాయకులు చర్య తీసుకుని ఈ సమస్యను సాల్వ్ చేస్తారని కోరుతున్నాం.

## ఆర్ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి లోని కల్కినగర్ శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ఆవరణలో కల్కి నగర్ బస్తీ ఆధ్వర్య ంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ఎంతో ఘనంగా నిర్వహించారు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ ప్రముఖులు ఆర్ఎస్ఎస్ భావజాల నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు, ఆదివారం రోజున ఈ యొక్క శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథి ఆచార్య సత్యమిత్ర మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ఉపదేశించారు, మరియు ప్రముఖ వక్త అప్పల ప్రసాద్ గారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ నియమ నిబంధనలతో దేశమే కాదు ప్రతి కుటుంబము ఊరు వాడ నిర్మితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పట్టణంలోని ప్రముఖులు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం దసరా ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కిషన్ గంజ్ లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.నేటి తరం ఆర్యవైశ్యులు ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీలకతీతంగా సంఘ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపుని చ్చారు.మహిషాసుర రాక్షసుని అమ్మవారు సంహరించినందుకే దసరా పండుగను ధర్మం అధర్మంపై గెలుపు సూచికగా జరుపుకుంటాం. రాబోయే దసరా వరకు అందరిలోని దుర్గుణాలు తొలగిపోవాలని, సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆర్యవైశ్యులు ఏ రాజకీయ పార్టీలలో ఉన్నప్పటికీ ముఖ్య లక్ష్యం ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధి కావాలని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా మనమందరం కలిసి కట్టుగా పనిచేస్తే, తెలంగాణ రాష్ట్రంలోనే నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ముందుండే సేవలు అందిస్తుంది" అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తన "డిక్షనరీలో రెండే రెండు పదాలకు మాత్రమే స్థానం ఉందని - ఒకటి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి,రెండోది ప్రజలకు సేవ చేయాలనే సంక ల్పం" అని తెలిపారు. ప్రభుత్వ సంబంధం లేకపోయినా,తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఆర్యవైశ్య సంఘానికి అందిస్తానని భరోసా ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా,ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా,కోశాధికారి గాలి నాగరాజు గుప్తా, ప్రోగ్రాం కన్వీనర్లు వీరమల్లి రమేష్ గుప్తా,పబ్బరాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

**- పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి**

**- ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు,సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**సూర్య కమ్మర్ పల్లి**

స్థానిక ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని , గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.ఆదివారం కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిదిలో గల పోలింగ్ స్టేషన్స్ మరియు పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి సమాచారం అందించాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల బ్యారక్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు.కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ,అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను ఎస్ఐ జి. అనిల్ రెడ్డి నీ అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్



కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు.ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని,సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి సూచించారు.ఈ పోలీస్ స్టేషన్ జిల్లా బోర్డర్ సరిహద్దు లో ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థ పటిష్ట పరిచి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగు పరుచుకోవాలని ఆదేశాలు జారిచే సారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించ డానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ,సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి,చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, మరియు సిబ్బంది 24 బై 7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ, కమ్మర్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.అనిల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

# వరుణుడు కన్నెర్ర



**- కామారెడ్డి లో దంచి కొట్టిన వాన లో తట్టు ప్రాంతాలు జలమయం**

**- అప్రమత్తమైన అధికారులు జి ఆర్ కాలనీ వద్ద వాగు ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో నెల రోజుల క్రితం భారీ వర్షం కురిసి మరువకముందే నెల రోజులకు అదే ఐదో తేదీన మళ్లీ భారీ వర్షం ఆదివారం దంచి కొట్టింది. దీంతో జిల్లా అధికారులు అలర్ట్ అయ్యారు. భారీ వర్షం కురిసింది, దీనివల్ల రహదారులు జలమయం అయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఇచ్చిన సమాచారం ప్రకారం, రాబోయే 24 గంటల్లో తెలంగాణలోని కామారెడ్డితో సహా మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రజలు దాన్ని బేఖాతరు చేశారు. గత నెల రోజుల క్రితం అతలాకుత




లమైన జి ఆర్ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులను జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ ఆధ్వర్యంలో పరిశీలించి వారిని అప్రమత్తం చేశారు. ఆయా కాలనీవాసులకుఅప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ రెవెన్యూ పోలీస్ శాఖలను అప్రమత్తం చేసి బాధితులకు నష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుత పరిస్థితికామారెడ్డిలో భారీ వర్షం కురిసి, రహదారులు జలమయమయ్యాయి.ఇది భారీ వర్షాల సీజన్ కాబట్టి, ఉరుములతో కూడిన తుఫానులు వచ్చే సూచనలు ఉన్నాయి. ముందుజాగ్రత్త చర్యలు వాతావరణం మేఘావృతమై ఉంటుంది, వర్షం కొనసాగవచ్చు.అత్యంత జాగ్రత్తగా ఉండాలి, తద్వారా మీకు తెలియని వర్షం వల్ల ఏవైనా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాం సార్ చౌరస్తా కొత్త బస్టాండ్ పోలీస్ స్టేషన్, రైల్వే స్టేషన్ సిరిసిల్ల రోడ్ గంజి రోడ్ కసాఫ్ గల్లి హరిజనవాడ ఇంద్రనగర్ బాంబే కాలనీ గుమస్తా కాలనీ అశోక్ నగర్ స్నేహపురి కాలనీ తదితర ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. దీంతో పట్టణ ప్రజలకు రాకపోక లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనల్సిన పరిస్థితి నెలకొంది. నేడు ఆదివారం కావడంతో పాఠశాలలకు సంబంధిత శాఖ అధికారులకు సెలవు దినం కావడంతో ఎలాంటి ప్రమాదాలు జరగలేకపో యాయి. ప్రజలు ప్రయాణానికి నానావస్థలు పడి తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు.వర్షానికి స్పంది ంచిన జిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్ ఆదేశాలతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ అధికారులు ఆర్ అండ్ బి శాఖ అధికారులు పంచాయతీరాజ్ సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తమై ఇక్కడ ఎలాంటి ప్రజలకు అసౌక ర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకు న్నట్లు సమాచారం.

## ఆర్ ఆర్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**ముప్కాల్**

మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఆర్ ఆర్ ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.శాఖ ఆధ్వ ర్యంలో ధ్వజ ప్రమాణం ,నిర్వహిం చడం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా బింపేల్లి భూమేశ్వర్, ముఖ్య వక్తగా విభాగ్ సంపార్క్ కొట్టురి శ్రీధర్ రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల ఆర్ ఆర్ ఎస్ ఘన చరిత్ర ను వివరించారు.ఈ కార్యక్ర మంలో తాడూరి గంగాధర్, భరత్ స్వరూప్, జీవన్,దినేష్, ముస్కు భూమెష్,నాయకుడు సంతోష్,లింగం, చిల్క గోపాల్, గడ్డం సంతోష్, దాసరి నరేష్,జీవన్ ,ప్రభుత్వ ఉద్యోగులు,గ్రామ యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రెంజల్**

వరి కోతలు ప్రారంభం కావడంతో రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయ డం జరిగిందని రైతులు సద్విని యోగం చేసుకో వాలని సొసైటీ ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. దళారులకు విక్రయించుకోని మోసాల బారిన పడి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఇంద్రసేన్, సిబ్బంది కిషోర్, శ్రీనివాస్, రైతులు తదితరులు ఉన్నారు.

## రామాలయ నిర్మాణానికి భక్తుల విరాళం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ ంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి కదారి రామస్వామి 11 వేల రూపాయ లు,చింతల సత్యనారాయణ, శంకర్ 12 వేల రూపా యలు,యాస రమేష్ రెడ్డి 11 వేల రూపాయల విరాళాన్ని ఆదివారం ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామాలయ స్ఫూర్తితో గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు సందుగారి రవీందర్ రెడ్డి,సింగిరెడ్డి విలాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## .గ్రూప్ -1 సాధించిన వినోద్‌కు సన్మానం

**సూర్య- నవీపేట్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ -1 పరీక్ష ఫలితాలలో కోస్లి గ్రామానికి చెందిన వినోద్ జిల్లా పంచాయతీ అధికారిగా ఉద్యోగం సాధించి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు ఆదివారం ఆయన ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ ఇందూర్ హరీష్ మాట్లాడుతూ.. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి జిల్లా పంచాయతీ అధికారిగా ఉద్యోగం సాధించడం అభినందనీయమని అన్నారు. యువతి, యువకులు వినోద్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ సాయన్న, మోహన్, రాము, అశోక్, బాలరాజు, రాజశేఖర్, శీను, సాయి పాల్గొన్నారు.

## చిన్నారులకు బహుమతుల ప్రదానం

**సూర్య మాక్లూర్**

మండలంలోని చిక్లీ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దుర్గా మాత శోభాయాత్రలో నృత్యాలు చేసిన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది.చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకోవడంతో బహుమతులు అందజేయడం జరిగిందని వీడిసి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంజీవ్,దేవేందర్, రమేష్,ప్రసాద్,లింగం,తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య పిట్లం**

మండల కేంద్రం అయిన పిట్లం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో పాఠశాలలో 1993 - 1996 సంవతసరం బ్యాచ్ 8వ, 9వ, 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. 30 సంవత్సరాల తరువాత కలుసుకున్న స్నేహితులందరు వారి అనుభవాలను అందరితో పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు మ్యాడం విశ్వనాథం, చంద్ర శేఖర్, నారాయణ, వేణుగోపాల్ రావ్, కాంతబాయి మేడం, సుభాష్ సార్, దయానంద్, జునియర్ అసిస్టెంట్ శివరాం, 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని అడవిలింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలీస్ నాగరాజు కుమార్తె నిశ్చితార్థ వేడుకలు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన ఈ నిశ్చితార్థ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, హాజరై, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అడవిలింగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటిసి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం ప్రారంభం

**సూర్య ఇందూర్**

సిరికొండ మండలం కొండూరు గ్రామంలో ఐ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభి ంచారు. సూపర్వైజర్ అనీష్ సెంట ర్ ఇన్చార్జి లు సంతోష్, కుందల శ్రీనివాస్ ఏరా ప్రవీణ్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.